01ATP16 F_01ATP16 F.qxd 16-05-2023 PM 11:31 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 17 మే 2023 పేజీలు : 04

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలకు తరలి రండి

- జిల్లా అధ్యక్షుడు పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండులమ తిప్పేస్వామి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తేదేపా జిల్లా అధ్యక్షుడు పార్థసారది, మాజీ ఎమ్మెల్సీగుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, మే 16 ప్రభాతవార్త

పట్టణంలో నేడు జరగబోయే ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలకు జిల్లాలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మహిళలు యువత భారీఎత్తున శతజయంతి కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. యాదవ కళ్యాణ మండపంలో శతజయంతి ఉత్సవాల కార్యక్రమం సభను పరిశీలించారు. కర్ణాటక రాష్ట్రంలో ప్రజలు ఏ విధంగా అధికార పార్టీ బిజెపికి బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే తెలుగుదేశం పార్టీ అధికారం చేపడుతుందని సత్యసాయి జిల్లా అధ్యక్షులు పార్థసారథి పేర్కొన్నారు. ఏపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి క్విడ్ ప్రోకో గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందన్నారు. మడకశిరలో బుధవారం జరగనున్న ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల ఏర్పాట్లను స్థానిక రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తేదేపా జిల్లా మిగతా 2 లో

చీనీ చెట్లకు హార్టికల్చర్ ఇన్సూరెన్స్ ఇవ్వండి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డికి వినతి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం, మే 16 ప్రభాతవార్త బ్యూరో

చీనీ రైతులను ఆదుకునే విధంగా చీనీ చెట్లు సాగు చేసిన రైతులకు హార్టికల్చర్ కింద ఇన్సురెన్స్ ఇచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిని సింహాద్రిపురం మండలం బిదనం చెర్ల మాజీ సర్పంచు నల్లపురెడ్డి చెన్నకేశవరెడ్డి కోరారు. మంగళవారం రాష్ట్ర మిగతా 2 లో

నవరత్నాలతో అర్హులందరికి లబ్ది - ఎమ్మెల్యే

ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్, మే 16 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమయాత్ర పేరుతో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మండలంలో చేపట్టిన పాదయాత్రకు అడుగడుగునా జనం నీరాజనం పట్టారు. రెండవ రోజు మంగళవారం అయ్యవారిపల్లి గ్రామం నుండి ప్రారంభమైన పాదయాత్ర వెంకటాంపల్లి, తిమ్మేపల్లి గ్రామాల మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో జనరంజకపాలన అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నేరుగా వారి ఖాతాల్లో నగదు జమ చేస్తోందన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా ముఖ్యమంత్రి రా ష్ట్రంలో పారదర్శక పాలన సాగిస్తున్నారన్నారు. జగనన్న ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పాదయాత్రలో ఎమ్మెల్యే అందరిని ఆప్యాయంగా పలుకరిస్తూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో మరోమారు వైసిపి ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్య క్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పేదలకు అందుబాటులో ఉండాలి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, మే 16 ప్రభాతవార్త

అత్యాధునిక వసతులు కలిగిన సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య సేవలు పేద ప్రజలకు మరింతగా చేరువ కావాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. స్థానిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కలెక్టర్ ఎం.గౌతమి, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిలు ఆసుపత్రి డెవలప్‌మెంట్ సొసైటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత సేవలు ఎక్కువగా అందించ గలిగితే ఆసుపత్రి ఆదాయం సైతం పెరుగుతుందని తద్వారా సొంతంగా ఆసుపత్రి అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టే అవకాశం వుంటుందన్నారు. ముఖ్యంగా పేద కుటుంబాలకు ఉచిత ప్రసవాల సంఖ్య పెంచే అవకాశం వుందన్నారు. ఆసుపత్రిలో స్పెషలిస్టు వైద్యులను పూర్తి స్థాయిలో నియమించు కోవడంపై దృష్టికి సారించాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం నిధుల సమీకరణ విషయంలో తన స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఎంపి ల్యాండ్స్ నిధులు, సిఎస్ఆర్ నిధుల కేటాయింపులు కోరుతూ ప్రతిపాదనలు పంపుతానన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, సర్వజన ఆసుపత్రులకు వేర్వేరుగా బడ్జెట్ కేటాయించేందుకు అడ్డుగా వున్న సాంకేతిక సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. ఈ సమావేశంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో జెనరిక్ మందుల షాపు ఏర్పాటు, క్యాజువాలిటీ విస్తరణ, ఫోరెన్సిక్ ల్యాబుకు 2 ఫ్రీజర్ల మంజూరు, కోవిడ్ ఒపికి ఆక్సిజన్ పైపులైన్, మెకానికల్ లాండ్రీషాపు ఏర్పాటు చేసేందుకు కమిటీ ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ రఘునందన్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఇన్‌చార్జ్ సుబ్రమణ్యం, డిఎంహెచ్ఓ వీరబ్బాయి, ఏపిఎంఎస్ఐడిసి ఈఈ మునిచంద్రారెడ్డి, డిసిహెచ్ఎస్ కృష్ణవేణి, ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, నార్పల సత్యనారాయణరెడ్డి, రచయిత తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, ఇతక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశానికి రాని అధికారులను సరెండర్ చేయిస్తాం

వివరాలు 4 లో

రెండవరోజు 94.45శాతం ఎపిఈఎపిసెట్‌కు హాజరు

లూటీ మంత్రి ఉషాశ్రీని ఇంటికి పంపిస్తాం..

- ఈ సంఘీభావ యాత్రకు వచ్చిన ప్రజలకు రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు

టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం టౌన్, మే 16 ప్రభాతవార్త : రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ అవినీతి ఆగడాలు మితిమీరి పోయి మొత్తం లూటీ చేసే కార్యక్రమం చేస్తున్నారని లూటీ మంత్రిని ఇంటికి పంపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మంగళవారం అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎన్టీఆర్ భవన్‌లో విలేకర్ల సమావేశంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు మాట్లాడుతూ.. ఓట్లేసి గెలిపించిన ప్రజల పాలిట వైసీపీ ప్రభుత్వం శాపంగా మారిందని ఇటువంటి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడపడానికి అధికారంలో ఉన్నప్పుడు విశేషంగా కృషి చేశారని ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నా కూడా ప్రజల పక్షాన ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నారన్నారు. వైసీపీ దాడుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలను పరామర్శించడానికి లోకేష్‌బాబు వెల్లే వారికి పైనే కేసులు పెట్టారన్నారు.

సత్యసాయి త్రాగునీటి మోటార్లు మరమ్మత్తులు చేయించడంలో ప్రభుత్వం విఫలం

- సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

కళ్యాణదుర్గం టౌన్, మే 16 ప్రభాతవార్త : పట్టణంలో స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో సత్యసాయి త్రాగునీటి పథకం మోటార్లను మరమ్మత్తులు చేపించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యిందన్న భారత కమ్యునిస్టు పార్టీ మార్కిస్టు జిల్లా కార్యదర్శి రాంభూపాల్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కళ్యాణదుర్గం పట్టణంతో పాటు సత్యసాయి త్రాగునీటిప్రాజెక్టు ద్వారా ఉరవకొండ, రాప్తాడు, కళ్యాణదుర్గం ప్రాంతాలలో 104 గ్రామాలకు సంబంధించిన సత్యసాయి వాటర్ ప్రాజెక్టులో మోటార్స్ చెడిపోయాయి అనే పేరుతో నీరు అందడం లేదు. ఈ నెల 1వ తేది నుంచి ఇప్పటి వరకు మొత్తం నీటి సరఫరా ఆగిపోయి ప్రజలకు తాగునీటి సమస్య తీవ్రంగా మారిపోయింది. ఇకనైనా అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి తక్షణం సత్యసాయి ప్రాజెక్టు కింద ఆయా గ్రామాలకు, మున్సిపాలిటీలోని వార్డులకు మంచి నీరు సరఫరా అయ్యేలా వెంటనే మోటార్ల సమస్యలు పరిష్కరించి నీరు ఇవ్వాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. పిఏబిఆర్ డ్యాంలో మోటార్ల సమస్య వచ్చాయి. వాటిని సరైన సమయంలో రిపేరు చేపట్టకపోవడం వలన దాదాపు 20 రోజులుగా ఇబ్బందులు పడుతూనే ఉన్నారన్నారు.

గ్రంథాలయంలో పుస్తక పఠనం

పోటీలు నిర్వహిస్తున్న లైబ్రరీ అధికారి

బెగులుప్ప, మే 16 ప్రభాతవార్త : మండల కేంద్రంలో గ్రంథాలయంలో మే 8 నుంచి జూన్ 11 వరకు సమ్మర్ క్యాంపులను విద్యార్థిని విద్యార్థులకు నిర్వహిస్తున్నామని, గ్రంథాలయ అధికారి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం, కథలు, చెస్‌పోటీలు లాంటివి నిర్వహించారు.

డెంగ్యూ దినోత్సవ కార్యక్రమం

ర్యాలీ నిర్వహిస్తున్న సూపరింటెండెంట్

బెగులుప్ప, మే 16 ప్రభాతవార్త : మండల పరిధిలో కాలవ పల్లి గ్రామంలో మంగళవారం డెంగ్యూ వ్యాధి నిర్మూలన కార్యక్రమాలను సూపరింటెండెంట్ వెంకట రమణ, సూపర్‌వైజర్ వసంత, సరోజమ్మల ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యాధి దినోత్సవ కార్యక్రమాన్ని ఆ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ వెళ్లి డెంగ్యూ వ్యాధి గురించి సూచనలు, సలహాలు ఇస్తూ మురికి నీటి ప్రాంతంలో దోమలు ఉండకూడదని మురికి నీటిని ఇంటి ముందు ఉంచుకోరాదని తెలిపారు. ఈ దోమల కాటు వల్ల అనేక జ్వరాలు రావడం జరుగుతాయన్నారు. పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన అధికారులు పాల్గొన్నారు.

రైతులు సబ్సిడి విత్తనానికి రిజిస్ట్రేషన్ చేసుకోండి

బెగులుప్ప, మే 16 ప్రభాతవార్త : మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి పృథ్వ సాగర్ ఖరీఫ్ సీజన్‌లో రైతులు వేరుశనక్కాయలకు రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రార్ చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ప్రతి ఒక్క రైతు ఆధార్‌కార్డు, పట్టా పాసుబుక్కు తప్పక ఉండాలని,కుటుంబ సభ్యుల్లో ఒక్కరైనా పేరు నమోదు చేసుకోవచ్చని 40 శాతం సబ్సిడితో వేరుశనగ పంపిణీ చేస్తామన్నారు. అర్థ ఎకరాకు ఒక బస్తా, ఎకరాకు రెండు బస్తాలు ఎకరాపైన ఉంటే వారికి మూడు బస్తాలు మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు.

కోటవీధిలో 25 రోజులుగా సత్యసాయి నీరు బంద్

కళ్యాణదుర్గం, మే 16 ప్రభాతవార్త : కళ్యాణదుర్గం మున్సిపాలిటీలోని 18వ వార్డు కోట వీధిలో సత్యసాయిబాబా మంచి నీరు రాక 25 రోజులవుతున్నా సంబంధిత అధికారులు కానీ, ప్రజా నాయకులు కానీ పట్టించుకోవడం లేదని వేసవి కాలంలో మంచి నీటి సమస్య ఎవరు తీర్చడం లేదని అస్సలు ప్రజలను పట్టించుకునే వాళ్లే లేరని కోట వీధి ప్రజలు మంగళవారం ప్రభాతవార్త జర్నలిస్ట్‌తో ఆవేదన వ్యక్తం చేశారు. పన్నులు వసూలు చేసినంత క్రమశిక్షణతో ప్రజల కష్టాలను గుర్తించి ఎందుకు తీర్చరు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధిఆకరులు స్పందించి సత్యసాయి నీటిని విడుదల చేయాలని కోరారు.

ఈతకు వెళ్లి బాలుడు మృతి

కళ్యాణదుర్గం టౌన్, మే 16 ప్రభాతవార్త : మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో మర్రిమాకుల పల్లి గ్రామానికి చెందిన బోయ భాస్కర్ కుమారుడు ప్రభాకర్ (10) బావిలో ఈతకు వెళ్లి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మృతిచెందిన బాలుడు ← ప్రభాకర్

పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

వధువరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

బెగులుప్ప, మే 16 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని తగ్గపర్తి, నక్కలపల్లి, అంకంపల్లి గ్రామాల్లో పలు శుభకార్యాలలో ఉరవకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ హాజరయ్యారు. ఈ శుభకార్యాలు రావడం వల్ల ఎంతో శుభ సూచకమని, వధువరులను ఆశీర్వదించారు. నక్కలపల్లి, తగ్గపర్తి గ్రామాల్లో కొల్లాపురమ్మ, తగ్గపర్తమ్మ గుడి, దేవర కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నారు. మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విత్తన కాయలకు నమోదు చేసుకోండి

బొమ్మనహాళ్, మే 16 ప్రభాతవార్త : మండల పరిధిలోని పలు గ్రామాల్లో వేరుశనగ పంటను సాగు చేయు రైతులు ప్రభుత్వం అందించే సబ్సిడి విత్తనాల కోసం ఆర్‌బికెల్లో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అహ్మద్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోగల రైతులందరూ వేరువనగ విత్తన కాయలు అవసరం ఉన్న వారు వారి పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని ప్రభుత్వం నిర్ధారించిన తారీఖులోపల నమోదుచేసుకున్న వారికి మాత్రమే సబ్సిడి విత్తనాలు అందుబాటులో ఉంటాయని, పేర్లు నమోదు చేసుకోని వారికి వేరుశనక్కాలు ఇవ్వబడటం జరగదని తెలిపారు. రైతుకు పాసుబుక్కు పరిధిలో ఆర్‌బికెలో తప్పనిసరిగా పేర్లు నమోదు చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. క్వింటాల్ 9,300 కాగా సబ్సిడిగా 3,720 పోను 5,580 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఒక్కొ బస్తాలో 30 కెజిలు పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

శ్రీకొల్లాపురమ్మ అమ్మవారిని దర్శించుకున్న శ్రీ చరణ్



కొల్లాపురమ్మను దర్శించుకుంటున్న శ్రీచరణ్

కళ్యాణదుర్గం, మే 16 ప్రభాతవార్త : కుందుర్పి మండల పరిధిలోని బోధపల్లి గ్రామంలో కొలువు తీరిన కొల్లాపురమ్మ దేవాలయంలో నిర్వహిస్తున్న గోపురం ప్రతిష్ట కార్యక్రమానికి రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీచరణ్ భర్తచరణ్ హాజరై అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహింపజేశారు.

మంచి నీటి కోసం తిప్పలు

మంచి నీటి కోసం ఖాళి బిందెలు ఉంచిన దృశ్యం

కంబదూరు,మే 16 ప్రభాతవార్త: మండలంలోని కదిరిదేవర పల్లి బీసీ కాలనీలో మంచి నీటి సమస్య నెలకొంది.గత రెండు నెలలుగా నీటి ఎద్దడితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామస్తులు మీడియాకు తెలిపారు.మంచి నీటి కోసం వ్యవసాయ బోరువద్దకు వెళ్ళి నీటిని తెచ్చుకోవల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.మంచి నీటి సమస్యను పట్టించుకోవాల్సిన అధికారులు,ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో కాలనీ మహిళలు బోరు పంపు వద్ద ఖాళి బిందెలను క్యూలైన్లలో ఉంచుతూ నిరసన తెలిపారు.గ్రామంలో పంచాయితీ బోర్లు ఉన్నప్పటికీ ఆ కాలనీకి పైపు లైన్ లేకపోవడంతో నీటి కోరతతో అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు.అసలే వేశవి కావడంతో మంచి నీటి సౌకర్యం లేక ఇంటి పనులు చేసుకోవడానికి నానాపట్లుపడుతున్నట్లు తెలుస్తోంది.సంబంధిత అధికారులు ఇప్పటికైన సమస్యను గుర్తించి మంచి నీటి సౌకర్యం కల్పించేదుకు చర్యలు తీసు ఓవాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు.

నేడే శ్రీరాణి సత్రము టోల్గేట్ వేలం

రాయదుర్గం,మే 16 ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీరాణి సత్రమునకు చెందిన ఖాళీ స్థలంలో ప్రైవేట్ వాహనాలు,తోపుడు బండ్ల దినసరి వ్యాపారాలు చేసుకోను తాత్కాలిక వ్యాపారస్తులకు టోల్గెట్ రుసుము వసూలు చేయుటకు హక్కు పోందేందుకు బుధవారం బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి కె.నరసింహారెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.నేటి నుండి 2024 మే 16 వరకు సంవత్సరం పాటు టోల్గుట్ రుసుము వసూలు తీసు ఓవడానికి హక్కు కలిగించేదుకు ఈ వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వేలం పాటలో పాల్గోన్న వారు లక్ష రూపాయలు డిపాజిట్ చెల్లించాలన్నారు.ఆసక్తి కలిగిన వారు వేలంలో పాల్గొనాలని కోరారు

నేడు మండల సర్వసభ్య సమావేశం

కనగానపల్లి, మే 16 ప్రభాతవార్త

నేడు బుధవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ లక్ష్మినారాయణ తెలిపారు. ఈ సమావేశ్యానికి ఎంపిటిసిలు, సర్పంచులు, మండల అధికారులు పాల్గొనాలని అన్నారు.

యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

పుట్టపర్తిటౌన్, మే 16, ప్రభాతవార్త : గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలకు యువత బానిస కాకుండా బంగారు భవిష్యత్తును తీర్చుదిద్దుకోవాలని తెదేపా నాయకులు కోరారు. మంగళవారం హనుమాన్ సర్కిల్ నందు టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో ఆ పార్టీ తెలుగుయువత ప్లకార్డుల ద్వారా యువత మేలుకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది మాట్లాడుతూ, జగన్ ముఖ్యమంత్రి యిన తరువాత రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలు ఏరులైపారుతున్నాయన్నారు. వాటికి బానిసై యువత చాలా మంది పెడదోవ పడుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు అక్రమార్కులు మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నారని, వాటిని పోలీసులు అరికట్టాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు వీటికి దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలు వాడడం వల్ల కిలిగే నష్టాలను యువత తెలుసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనా న్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీనాయకులు అమ్మినేని కేశవ నాయుడు, శ్రీనివాసులు, పాపారెడ్డి, మహేష్, వెంకటేష్, నరసింహులు, వెంకటనాయుడు, శ్రీరాములు తదితరు పాల్గొన్నారు.

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న తెదేపా నాయకులు దృశ్యం

అమ్మవారి జాతరలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె

కేశఖండన కార్యక్రమంలో చిన్నారికి బహుమతి అందిస్తున్న పల్లె

కొత్తచెరువు, మే 16, ప్రభాతవార్త : మండల పరిధిలోని కేశాపురం గ్రామంలో పెద్ద ఎత్తున నిర్వహించిన పెద్దమ్మతల్లి బోనాల జాతరలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి స్థానిక తెదేపా నాయకులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి చీరసారెలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. అంతకుమునుపు మండల పరిధిలోని బైరాపురం గ్రామంలో మాజీ డీలర్ లక్ష్మినారాయణ కుటుంబంలో చిన్నారి కేశఖండన కార్యక్రమానికి హాజరై చిన్నారిని దీవించారు. ఈ కార్యక్రంమలో ఆయన వెంట సాలక్కగారి శ్రీనివాసులు, వలిపి శ్రీనివాసులు, బండ్లపల్లి రాజు, రామకృష్ణ, మాజీసర్పంచ్ వెంకటరమణప్ప, ఇరగలపల్లి మాజీ సర్పంచ్‌వ వెంకటనారాయణ, గాజుల చంద్ర స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ ప్రక్రియ సత్వరం పూర్తి చేయండి

- సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

అధికారులను ఉద్దేశించిమాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తి రూరల్, మే 16, ప్రభాతవార్త

జిల్లాలోని వివిధ జాతీయ రహదారులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియ ఎలాంటి పెండింగ్ లేకుండా సత్వరం పూర్తిచేయాలని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సంయుక్త కలెక్టర్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, వివిధ జాతీయ రహదారులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వెళ్ళే గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియ పూర్తిగా చేపట్టాలని, ఇందులో భాగంగా ఇంకా 127 హెక్టార్లకు సంబంధించిన భూములు సేకరించి రైతుల బ్యాంక్ ఖాతాల వివరాలు,ఆధార్‌కార్డు వివరాలు, అందిస్తే రైతులకు వేగవంతంగా పరిహారం అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అలాగే జిల్లాలో వివిధ జాతీయ రహదారులకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా భూసేకరణ చేపట్టాలని ఆదేశించారు. సకాలంలో భూ సేకరణ పూర్తి చేసి రహదారుల నిర్మాణం వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్తీక్, పుట్టపర్తి కదిరి ఆర్‌డిఓలు భాగ్యరేఖ, రాఘవేంద్ర, కలెక్టరేట్ జి సెక్షన్ సూరింటెండెంట్ బాలాజీ, ఆయా మండలాల తహశీల్దార్లు,తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలకు తరలి రండి

శత జయంతి సభను పరిశీలిస్తున్న జిల్లా అధ్యక్షులు పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మొదటిపేజి తరువాయి... అధ్యక్షులు పార్థసారథి, రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. క్విడ్ ప్రోకోలో ఆరోపణలు ఎదుర్కొని ఏపి సిఎం జగన్ 16 నెలలు జైలుకు వెళ్లి వచ్చిన విషయం గుర్తుకు రాలేదా.. అని వైసీపీ నాయకులకు ఆయన ప్రశ్నించారు. గడపగడపకు వెళితే.. ప్రజలు ఇళ్లకు తాళాలు వేసుకుని వెళ్లిపోతున్నారన్నారు. ఇటీవల పెనుకొండ నియోజకవర్గంలోని సోమందేపల్లిలో పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, గడపగడపకు వెళితే.. ప్రజలు ఛీ కొట్టిన సంఘటన అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఇక వైసిపి పనై పోయిందని స్టెట్రెర్లు వేశారు. 2024లో వైసీపీని ఇంటికి పంపేందుకు ఏపి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. హిందూపురం, మడకశిర నియోజకవర్గం నరసింహో యాదవ్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి రాధాకృష్ణ, మాజీ సర్పంచు చంద్రప్ప, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, పట్టణ మండల కన్వీనర్లు మనోహర్, లక్ష్మినారాయణ, కౌన్సిలర్లు రాజా, ఉమాశంకర్, శ్రీనివాసులు, హనుమంతు, శ్రీనివాసులు, కార్యదర్శి పుల్లయ్య చౌదరి, కోఆప్షన్ మెంబర్ సన్నీరప్ప, జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు కృష్ణమూర్తి, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, నాయకులు బేగార్లపల్లి రవి, చంద్ర, రవి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చీనీ చెట్లకు హార్టికల్చర్ ఇన్సూరెన్స్ ఇవ్వండి

మొదటిపేజి తరువాయి... ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయంలో మాజీ సర్పంచు చెన్నకేశవరెడ్డి తదితరులు కలిసి తమ సమస్యలను విన్నవించారు. సింహాద్రిపురం మండలం బిదనంచెర్ల, కసునూరు తదితర గ్రామాల రైతులకు 2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి హార్టికల్చర్ కింద చీనీ రైతులకు ఇన్సురెన్స్ రావలసినది పెండింగ్‌లో ఉందని ఆ విషయంలో తగిన చర్యలు తీసుకుని ఆ ప్రాంత రైతులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిని కోరినట్లు వారు తెలియజేశారు.

ఉత్తుత్తి హామీలతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ గెలుపు

- బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి బి.శివకుమార్

బళ్లారి, మే16, ప్రభాతవార్త ; కాంగ్రెస్ కేవలం ఎన్నికల్లో ఉత్తుత్తి హామీలను ఇచ్చి ప్రజల్ని మభ్యపెట్టి కాంగ్రెస్ డబ్బు బలంతోనే గెలిచిందని, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే రాష్ట్ర ప్రజలే మున్ముందు తగిన గుణపాఠంచెబుతారని బీజేపీ ఎస్టీమోర్చా రాష్ట్ర కార్యదర్శి బి.శివకుమార్ తెలిపారు. ఈమేరకు పత్రికా ప్రకటన విడుదల చేసిన ఆయన రాష్ట్రఓటర్లు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, కాంగ్రెస్‌కు ప్రజలు ఈసారి ఎన్నికల్లో ఆశీర్వదించారని, కాంగ్రెస్ గెలుపుసాధించింది కేవలం అమలుకాని హామీలనుంచి మాత్రమేనని, డబ్బుతో ప్రజలదారిని మళ్లించారని పేర్కొన్నారు. వివిధ ప్రలోభాలకు గురై కాంగ్రెస్, కేఆర్‌పీపీ పార్టీకి మద్దతునిచ్చారని ఆరోపించారు. అందువల్లే బీజేపీ జిల్లాలో ఓటమి చెందిందన్నారు. పార్టీలో ఉండి అన్నింటినీ పొంది ద్రోహం చేశారని, వచ్చే రోజుల్లో అందరూ తిరిగి మాతృ పార్టీలోకి వచ్చే విశ్వాసం ఉన్నదన్నారు. ఓటమితో నిరుత్సాహం చెందకుండా అందరినీ కలుపుకుని పార్టీని బూత్‌స్థాయిలో సంఘటిత పరిచి రాష్ట్రంలో కమలం మరలా విరబూసేలా చేయాలని పిలుపునిచ్చారు.

ప్రజల భాగస్వామ్యంతోనే డెంగ్యూ నివారణ

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

గోడపత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయి జిల్లా(వైద్యం), మే 16, ప్రభాతవార్త ప్రజల భాగస్వామ్యంతోనే డెంగ్యూనివారణ సాధ్యమౌతుందని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా జాతీయ కీటక జనితవ్యాధి నియంత్రణపై జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అధ్యక్షతన కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డెంగ్యూ రావడానికి గల కారణాలు కనుగొని నివారణ, జాగ్రత్తలుగురించి అవగాహన పెంచుకోవ డం ఈ కార్యక్రమం యొక్క ముఖ్యఉద్దేశ్యమన్నారు. దోమలు సంతానోత్పత్తి చేసేందుకు వీలు లేకుండా ఖచ్చితంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మున్సిపల్ కమీషనర్లు, స్థానిక సంస్థలు, పంచాయతీ అధికారులతో వారంలో రెండు పర్యాయాలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల న్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని, ఆరు బయట నీటి నిల్వలు లేకుండా ఆరబెట్టడం ద్వారా డెంగ్యూను అరికట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈవ్యాది లక్షణాలు కనిపిస్తే వెంటనే రక్తపరీక్ష, ఎలిసా పరీక్షలు వంటివి చేయించుకోవాలన్నారు. ఈ వ్యాధి నివారణకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, అందుకు ఐసిడిఎస్ సిబ్బంది, పొదుపుమహిళా సంఘాల సభ్యులు, ఈవోపిఆర్‌డిలు, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, ప్రముఖ పాత్రపోషించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వైద్యఆరోగ్య శాఖ ముద్రించిన వివిధ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి, పుట్టపర్తి మున్సిపల్‌కమీషనర్ వెంకటరామ రెడ్డి, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డ్వామా పిడి రామాంజినేయులు, డిఇఓ మీనాక్షి, ఐసిడిఎస్ పిడి లక్ష్మికుమారి, ఇతర శాఖల అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ జాతర

ఎనుములపల్లిలో జ్యోతులు,బాణాలతో గంగమ్మతల్లి జాతర దృశ్యం

పుట్టపర్తి, మే 16, ప్రభాతవార్త : శ్రీసత్యసాయిజిల్లా కేంద్రం పుట్టపర్తి సమీపంలోని ఎనుముల పల్లిలో గంగమ్మ జాతర ఘనంగా జరిగింది. పుట్టపర్తి చిత్రావతి నది ఒడ్డున హారతి ఘాట్ వద్ద వెలసిన గంగమ్మ దేవత ఉత్సవ విగ్రహం ఎనుములపల్లి గ్రామానికి చేరుకుంది. మంగళవారం నాడు ఆ గ్రామ సత్యమ్మదేవత సమీపాన పచ్చని పందిళ్ళు వేసి గంగమ్మ ఉత్సవ మాతను ప్రత్యేక పల్లకిపై ఉంచారు. జ్యోతులు, బానాలతో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి ఫలం,పుష్పం, కాయ,కర్పూరంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు , భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని జాతర నిర్వహించారు. ప్రతి యేటా జరిగే ఈ గంగమ్మ జాతర 5 యేళ్ళ తరువాత ఈ యేడు భక్తి శ్రద్ధలతో విశేషంగా నిర్వహించారు. ఇదే రోజు సాయంత్ర అమ్మవారిని మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో ఊరేగింపునిర్వహించారు. అమ్మవారు పల్లకీపై ఊరేగుతూ ప్రతి ఇంటా పూజలందుకుంది. భక్తులు తమతమ మొక్కుబడులు తీర్చుకుఆన్నరు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పుట్టపర్తి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ రమణ, సిబ్బంది మురళీ, నరసింహులు, ప్రకాష్ తదితరులు బందోబస్తు నిర్వహించారు.

పూజలు అందుకుంటున్న అమ్మవారు దృశ్యం

ప్రధాన రహదారిలోని బంకులో చోరీ

పుట్టపర్తిటౌన్, మే 16, ప్రభాతవార్త :

పట్టణంలోని గణేష్ సర్కిల్‌లో గల ప్రధాన రహదారి ప్రక్కన టి బంకులో సోమవారం రాత్రి చోరీ జరిగింది. మంగళవారం ఉదయం ఈ విషయం బయటపడగా, బాధితురాలు మాధవి, పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శిల్పారామం కాలనీలో నివాసం ఉంటున్న మాధవి బ్రతుకు తెరువు కోసం గణేష్ సర్కిల్‌లో టి బంకు నడుపుకుంటోంది. ఈ బంకు ప్రధాన రహదారి ప్రక్కన స్థానిక ఎమ్మెల్యేదుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నివాసం సమీపంలోనే ఉంది. ఫైనాన్స్‌లో సోమవారం రూ.20 వేలు తీసుకొని బంకులో పెట్టానని, బంకులో ఉన్న సిగిరేట్లు,బీడులు, మరో 5 వేల నగదుతో పాటు మొత్తం 40 వ

03ATP16_03ATP16.qxd 16-05-2023 PM 11:27 Page 1

కాసులకు కక్కుర్తి పడుతున్న ఆర్ఐఓను సస్పెండ్ చేయాలి

- కార్పోరేట్‌ప్రైవేట్ విద్యా సంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలి
- ప్రభుత్వ నిబంధనలకు వయతిరేకంగా నడుపుతున్న ఎస్ఆర్ విద్యా సంస్థలను సీజ్ చేయాలి
- ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్ఐఓ కార్యాలయం ముందు అర్థనగ్న ప్రదర్శన

అనంతపురం న్యూటౌన్, మే 16 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న ఎస్ఆర్ విద్యా సంస్థల పైన చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ అనుమతులు లేకుండా నడుపుతున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యా సంస్థలతో ముడుపులు తీసుకొని కార్పోరేట్ విద్యా సంస్థలకు కోవర్టుగా మారిన ఆర్ఐఓను సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఏఐఎస్బి, బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య ఏఐఎస్ఏ ఆధ్వర్యంలో ఆర్ఐఓ కార్యాలయం ముందు అర్థనగ్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇ.కుళ్లా యిస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృథ్వి, బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, ఏఐఎస్ఏ నాయకులు పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ముందస్తు అడ్మిషన్లు నిర్వహించరాదని ఎన్ని సార్లు హెచ్చరిస్తున్నా విద్యా సంస్థల యాజమాన్యాలు పట్టించుకోకుండా నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐ ఎస్ఎఫ్ అనంతపురం నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమా మహేష్, నగర నాయకులు ఆనంద్, విష్ణు, జగదీష్, రాజేష్, ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్ర, రాజేష్, ముస్తఫా, ఏఐఎస్బి నాయకులు మారుతి నరేష్, అజయ్, నాగార్జున, బిసి ఎస్సి ఎస్టి మైనారిటీ విద్యార్థి సమైక్య నాయకులు చంద్రసాయి, ఏఐఎస్ఎ నాయకులు నితీష్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కెరీర్ గైడెన్స్ అండ్ వ్యక్తిత్వ వికాసం వర్క్‌షాప్

అనంతపురం న్యూటౌన్, మే 16 ప్రభాతవార్త

స్థానిక శ్రీ సాయిబాబా జాతీయ కళాశాలలో అనంతపురం జిల్లా యువజన సర్వీసుల శాఖ, యువ మిత్ర యూత్ వెల్ఫేర్ అసోషియేషన్ సంయుక్తంగా కెరీర్ గైడెన్స్ అండ్ వ్యక్తిత్వ వికాసం వర్క్‌షాపు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిజగా పాల్గొన్న అనంతపురం జిల్లా యువజన సర్వీసు శాఖ సీఈఓ కేశవ్‌నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ రూపొందించిన వ్యక్తిత్వ వికాసం, విద్యా-ఉద్యోగ దీపికను ఆవిష్కరించారు. ఐడియా ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ షరీఫ్ ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, వ్యక్తిత్వ వికాసం మీద శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వ్యక్తిత్వ వికాసం చాలా అవసరమని అలాగే ప్రతి ఒక్కరూ ప్రణాళికతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్‌ప్రభా కర్‌రాజు, కళాశాల సెక్రెటరీ డాక్టర్ నిర్మలమ్మలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యువ మిత్ర యూత్ వెల్ఫేర్ అసోషియషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మోహన్‌రెడ్డి, యువజన సర్వీసుల శాఖ మేనేజర్ సునీల్ కుమార్‌రెడ్డి, అనంతపురం జిల్లా చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ కృష్ణమాచార్య, కళాశాల కెరీర్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ దేవికామణి, యువజన సర్వీసుల శాఖ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వ్యక్తిత్వ వికాసం, విద్యా-ఉద్యోగ దీపికలను పంపిణీ చేశారు.

విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, విద్యా-ఉద్యోగ దీపికలను పంపిణీ చేస్తున్న దృశ్యం

బదిలీలు ప్రమోషన్లు షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలి - రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప

అనంతపురం న్యూటౌన్, మే 16 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా స్థాయి సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప మాట్లాడుతూ.. వెంటనే బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్‌ను విడుదల చేయాలని, దాదాపు సంవత్సర కాలం నుంచి బదిలీలు ప్రమోషన్లు ఇస్తామని చెప్పి వేసవి సెలవుల్లో షెడ్యుల్‌ను ప్రకటిస్తామని చెప్పడం జరిగింది. కానీ ఇప్పటి వరకు తాత్కాలిక ప్రమోషన్లు స్థానంలో వెంటనే వారికి పసర్మినెంట్ ప్లేస్‌ను కేటాయిస్తూ ప్రమోషనన్ ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు లింగమయ్య, ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ, జల్లా ఉపాధ్యక్షులు రామప్ప చౌదరి, కోశాధికారి రాఘవేంద్ర, కార్యదర్శిలు అర్జున్, అనుమంతరెడ్డి, రాముడు, రాష్ట్ర కౌన్సిలర్ ఈశ్వరయ్య, సూర్యనారాయణ, ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు, కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.

మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప

డెంగ్యూ నివారణ మనందరి బాధ్యత - ఎద్దులపల్లి పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనీల్‌కుమార్

పామిడి, మే 16 ప్రభాతవార్త

డెంగ్యూ నివారణ మనందరి బాధ్యతని అందువల్ల ప్రతిఒక్కరూ ఆధిశగా కృషి చేయాలని ఎద్దులపల్లి పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనీల్‌కుమార్ పిలుపునిచ్చారు. జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎద్దులపల్లి పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆనీల్‌కుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్య, ఆశా కార్యకర్తలు మంగళవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సర్కిల్ నందు డెంగ్యూ వ్యాధి ఎలా సంక్రమిస్తుంది.. నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహణ కల్పించారు. ఈసందర్భంగా డాక్టర్ అనీల్‌కుమార్ మాట్లాడుతూ నీటిలో అధికమవుతున్న లార్వా పెరిగి దోమలుగా మారుతాయని వీటి కాటుకు గురైతే డెంగ్యూ వ్యాధి సక్రమిస్తుందని అందువల్ల ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తగత పరిశుభ్రతను పాటిస్తూ వారానికి ఒకసారి గృహాల్లోని తొట్లెలు, డ్రమ్ములు, పాత్రల్లో నిలువ ఉంచుకున్న నీటిని పారబ్రోసి ఆరిన తరువాత వాటిలో నీటిని నింపుకోవాలని కోరారు. జ్వరం వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వా సుపత్రుల్లో రక్తపరీక్షలను చేయించుకుని వైద్యసేవలను పొందాలని లేనిపక్షంలో ప్రాణాపాయం సంభవిస్తుందనా న్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రజారోగ్యాల పరిరక్షణ కోసం పాటుపడుతున్నామని తెలిపారు. ప్రజల బాగస్వామ్యంతో డెంగ్యూ వ్యాధిని నిర్మూలించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు ముందుకెళ్తున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో సిహెచ్ఓ జయలక్ష్మి, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీధర్, సూపర్‌వైజర్ సుధాకర్, సచివాలయాల ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధి నివారణపై అవగాహణ కల్పిస్తున్న దృశ్యం

19న కలెక్టరేట్ ధర్నా

- ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ - వికలాంగులు తరలిరండి - విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పిలుపు

అనంతపురం న్యూటౌన్, మే 16 ప్రభాతవార్త

ఈ నెల 19న ఉమ్మడి అనంతపురం జిల్లా కలెక్టర్‌క ఆరాయలయం ఎదుట విహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని, ఈ ధర్నాకి ఎంఆర్‌పిఎస్, విహెచ్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ హాజరవుతారని, వికలాంగులు భారీ ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని విహెచ్‌పిఎస్ అధికార ప్రతి నిధి పెద్దన్న ఎమ్మార్పిఎస్, ఎంపిఎస్‌పి ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు సామ్రాట్ మధు పిలుపునిచ్చారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం జగన్ కాలనీలలో ప్రత్యేకంగా వికలాంగులకు గృహ నిర్మాణం చేపట్టాలని, బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, ధరలకు అనుగుణంగా 6వేల పెన్షన్ ఇవ్వాలని తదితర డిమాండ్లను చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ఎంఆర్‌పిఎస్ ఎస్‌పి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సామ్రాట్ మధు, ఎంఆర్ పిఎస్ జిల్లా కోఆర్డినేటర్ బండారు కదిరప్ప, ఎంఎస్‌పి నాయకులు శ్రీరాములు, సిద్దప్ప, జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న

ఎస్ఆర్ ప్రైవేట్ స్కూలులో 9, 10 తరగతులకు అనుమతి లేదు

అనంతపురం న్యూటౌన్, మే 16 ప్రభాతవార్త

అనంతపురం నగర శివారు ఆలమూరు రోడ్డులో ఉన్న ఎస్ఆర్ ప్రైవేట్ స్కూలులో 9, 10 తరగతులకు అనుమతి లేదని అనంతపురం డీఈఓ ఎం. సాయిరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కూల్‌లో 8వ తరగతి వరకు మాత్రమే ప్రభుత్వ గుర్తింపు, ఉత్తర్వులు ఉన్నాయన్నారు. 9, 10వ తరగతికి సంబంధజంచి ఈ స్కూల్‌కి ప్రభుత్వ గుర్తింపు ఉత్తర్వులు లేవని, కావున ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు గమనించి 2023-24 సంవత్సరమునకు ఏ ఒక్కరు తొమ్మిది, పదో తరగతికి సంబంధించి అడ్మిషన్లు తీసుకోకూడదని విజ్ఞప్తి చేశారు.

ఖాళీ సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, మే 16 ప్రభాతవార్త

2023-24 విద్యా సంవత్సరమునకుగాను ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల కళాశాల (బాలురు) గొల్లలదొడ్డిలో ఎంపిసి, బైపిసి, సిఈసి గ్రూపులలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరములో ప్రవేశమునకు పదో తరగతి చదివిన గిరిజన విద్యార్థులు, ఇతర కులాల విద్యార్థుల నుంచి ఈ నెల 31వ తేదీలోపు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అనంతపురం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అన్నాదొరై మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల గిరిజన విద్యార్థులు గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9542655088లకు సంప్రదించాలన్నారు.

వివాహానికి ఆర్థిక సాయం

- జడ్పిటిసి కంచి రెడ్డి సుధ

శింగనమల, మే 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామానికి చెందిన చిత్రచేడు లక్ష్మిదేవి, చిత్రచేడు నరసింహుడు కుమారుడు నాగార్జున వివాహానికి మంగళవారం జడ్పిటిసి కంచిరెడ్డి సుధ దంపతులు భాస్కర్‌రెడ్డి రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సాయం అందించడం ఎంతో సంతోషకరమని, వారి వైవాహిక జీవితం ఆనందంగా, సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కంచి రెడ్డి కోటేశ్వర్‌రెడ్డి, కోటేశ్వ ర్‌రెడ్డి, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న జడ్పిటిసి కంచి రెడ్డి సుధ

విద్యుత్ మోటర్‌ను ధ్వంసం చేసిన దొంగలు

ఆత్మకూరు మే 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని పి.సిద్దరాం పురం గ్రామానికి చెందిన శశాంక్ చౌదరి అనే రైతుకు చెందిన విద్యుత్ మోటార్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంశంచేశారు. రైతు శశాం క్‌చౌదరికి చెందిన విద్యుత్‌మో టారును గతంలో మూడు సార్లు దొంగలించడం జరిగిందన్నారు. హంద్రీ-నీవా కాలువ నుంచి వ్యవ సాయతోట లోకి నీళ్లు తెచ్చుటకు కాలువలో వేసిన మోటార్‌ను గత రాత్రి ధ్వంసం చేశారని తెలిపారు. స్థానిక ఎఎస్ఐ రవిప్రసాద్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. నిఘా ఏర్పాటుచేసి త్వరలో దొంగలును పట్టుకుంటామన్నారు. గ్రామ రైతులు పోలీసు ఎదుట గ్రామంలో రైతులకు చెందిన స్టార్టర్లు, మోటర్లు, స్ప్రింగ్లర్లు ఎక్కువగా దొ ంగలిస్తున్నారని అవేదన వ్యక్తంచేశారు.

ధ్వంసమైన మోటరు

ఆత్మకూరు తహశీల్దార్‌గా ట్రైనింగ్ కలెక్టర్

ఆత్మకూరు మే 16 ప్రభాతవార్త

తహశీల్దార్‌గా ట్రైని ంగ్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్ మంగళవారం పదవి బాధ్య తలు స్వీకరిం చారు. ఇక్కడ విధులు నిర్వహించిన నాగభూషణ దీర్ఘకాలిక సెలవులో వెళ్లారు. దీంతో ట్రైనింగ్ కలెక్టరును ఆత్మకూరు తహశీల్దార్‌గా బాధ్య తలు చేపట్టడం జరి గింది. రెవిన్యూ సిబ్బంది ట్రైనింగ్ కలెక్టర్‌కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహ శీల్దార్ వరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాల నియంత్రణలో వాలంటర్లీదే కీలక పాత్ర - ఎంపిడిఓ బాబా ఫకృద్దీన్, కార్యదర్శి అశోక్‌బాబు

అనంతపురం రూరల్, మే 16 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలోని గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా వాటీని నియంత్రణ చేయడంలో వలంటర్లీదే కీలక పాత్ర అని ఎంపిడిఓ బాబా ఫకృద్దీన్, పంచాయితీ కార్యదర్శి అశోక్‌బాబు వలంటర్లీకు తెలియజేశారు. మంగళవారం పాపంపేటలోని సచివాలయం 4,5 లోని గ్రామ వలంటర్లీతో వారు సమావేశం నిర్వహించి బాల్య వివాహాలు జరగకుండా ఏవిధంగా నియంత్రణ చర్యలు తీసుకోవలో వలంటర్లీకు అవగాహణ కల్పించి బాల్య వివాహాలు నియంత్రణలో మీదే కీలక పాత్ర అన్నారు. వీటి నియంత్రణలో ఏదైనా కారణం చేత నియంత్రంచలేని పరిస్థితులు ఉన్న యెడల తక్షణ సమాచారాన్ని ఐసిడిఎస్ అధికారులకు తెలియజేయాలన్నారు. గ్రామాల్లో బ్యాంక్ ఖాతా ఉన్న పేద ప్రజలకు తప్పకుండా పిఎంజెజెబివై, పిఎంఎస్‌బివై పథకాలలో నమోదు చేయడానికి ఏర్పాటు చేసి ప్రత్యేక డ్రైవ్‌ను విజయవంతం చేయాలని వలం టర్లీకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సందీప్ యాదవ్, సచివాలయ కార్యదర్శు మహేం ద్రరెడ్డి, బాలచంద్రరెడ్డి, వలంటర్లీ పాల్గొన్నారు.

వలంటర్లీతో సమావేశం నిర్వహిస్తున్న అధికారులు.

మారిన జీవన శైలే.. అధిక రక్తపోటుకు కారణం - కిమ్స్ సవేరా కార్డియాలజిస్ట్ డాక్టర్ సందీప్

అనంతపురం సిటీ, మే 16 ప్రభాతవార్త

మారుతున్న జీవన శైలి అధిక రక్తపోటుకు కారణం అవుతోందని కిమ్స్ సవేరా సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్‌వెన్షనల్‌కార్డియాలజిస్టు డా.మూడే సందీప్ పేర్కొన్నారు. మే 17న ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధిక రక్తపోటు (బిపి) పెరగడంపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం నిశ్శబ్ద వ్యాధిని నిరోధించ డానికి ప్రపంచ వ్యాప్తంగా మే 17న ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని జరుపుకుంటున్నారన్నారు. ప్రధా నంగా దూమపానం, మద్యపానం అధిక బరువు శారీరక శ్రమ లేకపోవం, ఆహారం ఉప్పు ఎక్కువ తీసుకోవడం, మాన సిక ఒత్తిడి, ఖైరాయిడ్ సమస్యలు రక్తపో టుకు ప్రధాన కారణంగా నిలుస్తు న్నాయన్నారు. దీని వల్ల మెదడుపై ప్రభావంచూప డంతో పాటు మెదడులోని రక్తనాళాలు చిట్లిపోయి ప్రాణం పోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దీంతో పాటు కిడ్నీలపై ప్రభావం, నేత్ర సంబంధిత సమస్యలు తలెత్తె అవకాశం ఉందన్నారు. రక్తపోటు నివారణఖు రక్తపోటు గురించి అవగాహన పెంచు కోవడమే కాకుండా ఆహా రంలో ఉప్పు తగ్గించుకోవడం, కొవ్వు ప్రదార్థాలు పరిమితిగా తీసుకోవడం వం టి జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు ఈ నెల చివరి వరకు ఉచితంగా వీటిపై చికిత్సలు అందించడం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

డా.సందీప్

నాడు-నేడు త్వరితగతిన పూర్తి చేయండి

- ప్రధానోపాధ్యాయుల సమీక్షలో కమిషనర్ రమణారెడ్డి

అనంతపురం, మే 16 ప్రభాతవార్త

నగరపాలక సంస్థ పరిధిలో మున్సిపల్ పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని కమిషనర్ రమణారెడ్డి ఆదేశించారు. మంగళవారం కౌన్సిల్ సమావేశపు హాలులో ఏర్పాటు చేసిన సమీక్షాసమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫేజ్-2 భాగంలో నాడు-నేడు ద్వారా చేపడుతున్న పనుల పురగతిపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులుతో సమీక్ష చేశారు. నాడు-నేడు పనుల పనుల పురోగతిపై జిల్లా అధికారులు ప్రతిరోజూ సమీక్షలు నిర్వహిస్తున్నారని, పనుల కోసం మంజూరు చేసిన నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిర్మాణపు పనులు, మౌళిక సదుపాయాల కల్పనలో ఎలాంటి సందేహాలు వున్నా సంబంధిత అమూ ్యనిటి కార్యదర్శులతో లేకుంటే సంబంధిత ఇంజనీర్లతో సంప్రదించి పనులను పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమీక్షలో ఎస్ఈ సతీష్‌చంద్ర, ఈఈలు రామ్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, డిఈలు, ఏఈలు, అమినూ్యటీలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులపై సమీక్షిస్తున్న కమిషనర్, ఎస్ఈలు

పూడికతీత పనులకు సంబంధించి యాక్షన్ ప్లాన్ పూర్తి చేయండి - కమిషనర్ రమణారెడ్డి

అనంతపురం, మే 16 ప్రభాతవార్త

నగరంలో మూన్ సూన్ యాక్షన్ ప్లాన్ మేరకు ప్రధాన మురికికాల్వల్లో పూడికతీత పనులకుసంబంధించి టెండర్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులను నగరపాలక సంస్థ కమిషనర్ రమణారెడ్డి ఆదేశించారు. మంగళవారం తన ఛాంబర్‌లో మాన్ సూన్ యాక్షన్ ప్లాన్, అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాబోయే దృష్టిలో వుంచుకుని పూడికతీత పనులు పకడ్బందీగా చేపట్టాల న్నారు. పనులను ఆకస్మికంగా తనిఖీ చేస్తామని, తీసిన పూడికను ఎప్పటిక పుడు తరలించాలన్నారు. అలాగే నగరంలో అభివృద్ధి పనులు నిర్ధేశిత గడువు మేరకు జరగాలని, కొన్ని చోట్ల నత్తనడకన సాగుతున్నాయని, వచ్చే సమావే శానికి పూర్తి చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. నగరంలో తాగునీటి సమ స్య తలెత్తకుండా ప్రతి ఒక్కరూ సచివాలయాల వారీగా పర్యవేక్షించి ఎప్పటికపుడు సమస్యలు పరిష్కరించాలన్నారు. అదే విధంగా ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా వివిధ అభివృద్ధి పనులను చేపట్టిందని, వాటిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసు కరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సతీష్‌చంద్ర, ఈఈలు రామ్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్, ఏఈలు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న కమిషనర్

నాగలగుడ్డం తాండాలో డీపీఓ ప్రభాకర్‌రావు పర్యటన

- అలర్జీలతో బాధపడుతున్న చిన్నారులను పరిశీలించిన డిపిఓ
- గ్రామంలో మురికి నీరు నిల్వ లేకుండా చేయాలని అధికారులకు ఆదేశం

శింగనమల, మే 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాగలగుడ్డం తాండా గ్రామంలో మంగళవారం జిల్లా పంచాయితీ అధికారి ప్రభాకర్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ గౌతమి ఆదేశాల మేరకు.. గ్రామంలో చిన్నారులు అలర్జీతో బాధపడుతున్న విషయం కలెక్టర్ దృష్టికి రావడంతో ఆమె ఆదేశాల మేరకు.. గ్రామంలో డిపిఓ ప్రభాకర్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన అలర్జీతో బాధపడుతున్న చిన్నారులను పరిశీలించి గ్రామంలో వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయాలని, అలాగే గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ మురికి నీరు నిల్వ ఉండటం గమనించి వెంటనే పంచాయితీ అధికారులు స్పందించి నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీరు నిల్వ ఉండటం వల్ల డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని కావున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ నిర్మలా కుమారి మాట్లాడుతూ.. గ్రామంల్లో శనివారం, ఆదివారం ప్రత్యేక వైద్య క్యాంపు నిర్వ హించినట్లు తెలిపారు. మురికి నీరు నిల్వ లేకుండా తక్షణమే పరిసరాలను పరిశుభ్ర: చేయాలని పంచాయితీ కార్యదర్శిలను ఆమె ఆదేశించారు. ఆయన వెంట పంచాయితీ కార్యదుర్శి సుధాకర్, ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని పరిశీలిస్తున్న డీపీఓ ప్రభాకర్‌రావు

డ్రైనేజీని తొలగించాలని అధికారులను ఆదేశిస్తున్న డీపీఓ

ప్రారంభమైన విత్తన వేరుశనగ పంపిణీకి రిజిస్ట్రేషన్లు

శింగనమల, మే 16 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా వేరుశనగ విత్తన పంపిణీ ప్రక్రియలో భాగంగా మంగళవారం నుంచి మండల పరిధిలోని అన్ని ఆర్బికెలలో రిజిస్ట్రేషన్లు ప్రారంభించినట్లు ఏఓ చిన్నమ్మ పేర్కొన్నారు. మంగళవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రైతులు తమ సమీప రైతు భరోసా కేంద్రాల్లో 40 శాతం రాయితీపోను తక్కిన మొత్తాన్ని చెల్లించి నమోదు చేసుకోవాలని ఒక్కొ రైతు గరిష్టంగా 30 బస్తాలు నాణ్యమైన విత్తనాలు అందిస్తామన్నారు. మండ లానికి 19 క్వింటాళ్ల వేరుశనగ విత్తన కాయలను కేటాయించినట్లు కె-6 30 కెజిలు ఒక బస్తా 1674 రూపాయలు, 60 కెజిలు రెండు బస్తాలు 3348, 90 కెజిలు మూడు బస్తాలు 5022 రూపాయలు, వేరుశనగ కె-1812 రకం 30 కెజిల పాకెట్ 1494రూపాయలు, 60 రెండు పాకెట్లు 2988 రూపా యలు, 90 కెజిలు మూడు పాకెట్లు 4482 రూపాయలు. అలాగే మండలానికి 20 క్వింటాళ్ల పచ్చిరొట్టె ఎరువులు కేటాయించినట్లు కల్లుమడి, తరిమెల, సలకం చెరువు గ్రామాలకు ఎక్కువ శాతం ఈ ఎరువులు కేటాయించామని, జీనుగ 10 కెజిలు ఒక పాకెట్ 395 రూపాయలు, జనుము 10 కెజిలు 420 రూపాయలు. పిల్లి సెసర 8 కెజిలు ఒక పాకెట్ 388 రూపాయలు చెల్లించి రైతులు తీసుకోవాలని ఆమె కోరారు. ప్రతి రైతు రైతు భరోసా కేంద్రానికి వెళ్లే సమయంలో పట్టాదారు పాసుబుక్కు. ఆధార్ కార్డు, సెల్‌ఫోన్ తీసుకుని వెళ్లాలని పేర్కొన్నారు.

ఏఓ చిన్నమ్మ

ఘనంగా టిఎన్‌టియుసి జిల్లా అధికార ప్రతినిధి బాబయ్య పుట్టిన రోజు వేడుకలు

గార్లదిన్నె, మే 16 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి టిఎన్‌టియుసి బాబయ్య పుట్టినరోజు వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆయన మిత్రులు ఆధ్వర్యంలో కల్లూరు గ్రామ సమీపం జగదీష్ దాబాలో పెద్ద ఎత్తున ఆయన పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మిత్రులు తెలుగుదేశ ంపార్టీ నాయకులు భవిష్యత్తులో రాజకీయపరంగా ఉన్నత పదవులు అధిరోహిం చాలని కేకులు కత్తిరించి ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుట్టిన రోజు వేడుకకు హాజరైనటు వంటి మిత్రులు, శ్రేయోభి లాషులు తెలుగుదేశం పార్టీ నాయకులకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ నాపైన మీ

04ATP16_04ATP16.qxd 16-05-2023 PM 11:24 Page 1

ప్రతిపేదవానికి సంక్షేమ పథకాలు

- ప్రతిపక్షాలు అపద్దాలు మాని అభివృద్ధి సహకరించాలి
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే

కదిరి, మే 16 ప్రభాతవార్త

ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గాండ్లపెంట మండల కేంద్రంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రభుత్వం ముద్రించిన కరపత్రికలను అందజేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

మండల కేంద్రంలో నెలకొన్న వివిధ రకాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి స్పందించిన ఆయన సమస్యలు పరిష్కరించే విధం గాచొరవ తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ. అర్హత కలిగిన రాజకీయా లు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. 14 సం వత్సరాలు ముఖ్య మంత్రిగా ఉన్న చంద్రబాబు స్వార్థ ప్రయోజనాలు తప్పా ప్రజా సమస్యలు పరిష్కరించిన పాపన పోలేదన్నారు. జన్మభూమి కమి టీలను నియమించి ప్రజలను పీక్కుతిన్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మో హన్‌రెడ్డి ఆ వ్యవస్థకు స్వస్థి పలి కి నేరుగా పిబిటి పద్ధతి ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాలకు జ మా చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నా.. ప్రతి పక్షాలు బురద జల్లే కార్యక్ర మాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీ నాయకులు అపద్దాలు మాని అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్ర జా ప్రతి నిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు తదితరులు ఉన్నారు.

జగనన్న సారథులం...మీ సేవకులం

డి.హిరేహాళ్ మే 16 ప్రభాతవార్త

జగనన్న సారథులం మీ సేవకులం మీ అభివృద్ధికి బాటసారులం విన్నపాలు ఆలకించి మీ సమస్యలు మీ సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారంకు దిశ నిర్దేశం చేస్తామని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం డి.హిరేహాళ్ మండలం పరిధిలో మండల వైకాపా కన్వీనర్ వన్నూరుస్వామి, సర్పంచి హనుమంతరెడ్డి ఆధ్వ ర్యంలో గడప గడపకు వైకాపా ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. నిరుపేదల అభివృద్ధే ధ్యేంగా పనిచేస్తూ ఆర్థిక అసమానతలు తొలగిస్తూ అన్ని రంగాలందు పేదలు మొదటి స్థానంలో నిలువాలనే ఆఖాంక్షతో మన సిఎం జగన్‌మోహన్‌రెడి పాలన సాగిస్తున్నారని అభివృద్ధికి మీరందరు అం డగా నిలువాలని ఎమ్మెల్యే గడప గడపలో ప్రజలను కోరారు. ప్రభుత్వం విద్యా భివృద్ధికి పెద్దపీటవేసి నిరుపేదల్లో విద్యశాతం పెంపొందించాలన్న సదుద్దే శంతో నాడు-నేడు, విద్యాదీవెన లాంటి పథకాలతో విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నారని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్దిదా రులకు ప్రభుత్వ సంక్షేమపథకాలు తెలుపుతూ కరపత్రాలు ఇస్తూ ప్రతి లబ్దిదా రుడికి చేకూరిన లబ్ది ఎంతన్నది వివరిస్తూ జగనన్నతోనే మనందరి భవిష్యత్తు ముడిపడిందని ఆయన చెప్పారు. గడప గడపకు తిరిగి సిఎం జగన్‌మో హన్‌రెడ్డి ఫోటోతో కూడిన స్టిక్కర్లను అతికించి సంక్షేమ పథకాలు, అభివృ దిన్ధి తెలిపే కరపత్రాలు పంచారు. పాదయాత్ర సందర్భంగ మన సిఎం ఇచ్చిన హామీలను నవరత్నాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలను అమలు పరచి ఇచ్చిన మాట నిలుపుకున్నారని మీకు అందిన పథ¯కాలు తెలిపి గుర్తించాలని వివరించేందుకే మన సిఎం మీ ఇంటి వద్దకు పం పారని ప్రజలకు, లబ్దిదారులకు ఎమ్మెల్యే వివరించారు. జగన న్నతోనే ఆంధ్ర రాష్ట్రం అన్ని రంగాలందు అభివృద్ధి చెంది ప్రజల జీవన సరళిలో పెనుమా ర్పులు తెచ్చే సత్తా వున్నా నాయకు డు మన సిఎం అని

నాగలాపురం గడప గడపలో ఎమ్మెల్యే కాపు

తిమ్మలాపురంలో గడప గడపలో ఎమ్మెల్యే కాపు

కొంగొత్త ఆలో చనలు, మేదావుల సలహాలతో పాలనా పరంగా నిరుపేదలకు అవసరమైన కొత్త సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని సమర్థ వంతంగా అమలు పరుస్తూ ముందుకు సాగుతు న్నారని తెలిపారు. అభివృద్ధి-సంక్షేమ పథకాలు ఎప్పటికప్పుడు ప్రవేశపె డుతూ అర్హులైన లబ్దిదా రులకు అందిస్తూ దేశంలో పలువురి అభినం దనలు అందు కుంటున్న మన సీఎంకు మరొక్కసారి అండగా ఉంటూ దీవించి మీ అభివృ ద్ధికి, మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకో వాలని వారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్ బాబు, ఏఈ లక్ష్మినారాయణ, ఎస్.ఐ.ర ంగడుయాదవ్, కార్యదర్శి కృష్ణ య్య, మార్కెట్ యార్డ్ ఛైర్మె న్ బోజరాజు నాయక్, మండల సచివాలయాల కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డి, జిల్లా వైకాపా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి, సర్పంచిలు శ్రీనివా సులురెడ్డి, పరమేశ్వరప్ప, ఎంపిటిసి శివలింగప్ప, వైకాపా నాయకులు అంగ డి గోవిందు, అంజిరెడ్డి, మల్లికార్జున, బసవరాజు, జయ రామరెడ్డి, గన్ని గౌడ, రామన్నగౌడ, వన్నూరు స్వామి, ఆనందు, నరసింహ, తిమ్మనగౌడు, రవికు మార్, శివకుమార్, రుద్రేష్, బసవరాజు, అంబరేష్, రాము, సచివాలయా సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

బోర్డు ఇక్కడ - రోడ్డు ఎక్కడ ?

- కాపును ప్రశ్నించిన కాలవ

రాయదుర్గం,మే 16 ప్రభాతవార్త: ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సుమారు ముప్పయి నెలల కిందట ప్రారంభించిన రోడ్డు నిర్మాణం నేటికి పూర్తి కాలేదని మాజి మంత్రి కాలవ శ్రీనివా సులు మండిపడ్డారు.రాయదుర్గం - కణేకల్లు రహదారి నుండి నల్లం పల్లి అప్రోచ్ రోడ్డు దుస్థితిని టిడిపి నాయకులు, స్థానికులతో కలసి ఆయన పరిశీలించారు.క ంకర రోడ్డుపైనే ఆయన విలేకరులతో అప్పట్లో వెయ్యి కోట్లు ఖర్చుతో గ్రామిణ రహదారు లను నిర్మాం చదలచామన్నారు.అందులో 49వ ప్యాకేజి కింద చేయాల్సిన రూ.84కోట్ల విలువైన పనుల్లో రూ.79లక్షలు నల్లంపల్లి రోడ్డుకు కేటా యించామన్నారు.ఈ పనులకు 2020 డిసెంబరు 30న ప్రభుత్వ విప్ కాపు అర్భాటంగా పునులు ప్రారంభించారు. సుమారు 30నెల లు కావస్తున్న సదరు రోడ్డు నిర్మాణం ముందుకు సాగక పోవడం ఎమ్మెల్యే కాపు అసమర్థ తను చాటుతోందని ఎద్దేవాచేశా రు.కనీసం 79లక్షల పనిని కూడా చేయించ లేని దద్దమ్మగా కాపు మిగిలిపో తాడ న్నారు.వైసీపీ పాలన లో అన్ని రహదారుల పరిస్థితి అధ్వాన్నంగానే ఉంద న్నారు.రాయదుర్గం నియోజక ¯వర్గంలో వివిధ మండలాల్లో 21 గ్రామీణ రోడ్లకు 50ఎ ప్యాకేజి కింద మూ డేళ్ళ క్రితం ఇంకో రూ.27కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. అందు లో పూర్తి

నల్లంపల్లి రోడ్డుకు కాపు వేసిన బోర్డును చూపెడుతున్న కాలవ

రోడ్డు దుస్థితిని పరిశీలిస్తున్న కాలవ శ్రీనివాసులు

అయిన సగం పనులకే నిధులు ఇవ్వలేద న్నారు.ఫలితంగా మిగిలిన పనులు ఎక్కడివక్కడే నిలిచి పోయా య న్నారు.ఇ.ఎ.పి.పథకాలకు రాష్ట్ర వాటా నిధులు విడుదల కాకపోవడంవల్లే గ్రామిణ రోడ్ల పనులు అర్ధాంత రంగా ఆగిపోయాయని కాలవ విమర్శించారు.స్థానిక ఎమ్మెల్యే కాపు ఇప్పటికైనా ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాలెప్ప,రాష్ట్ర బోయ సాధికారిత కార్యదర్శి సుదర్శన్, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటరెడ్డి, ప్రభాకం ¯రెడ్డి,మోహన్ రెడ్డి,వెంకటేశులు, బుజ్జి,యువత నవీన్,వరుణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు 94.45 శాతం ఏపిఈ ఏపి సెట్‌కు హాజరు - సజావుగా సాగుతున్న ఏపి సెట్ పరీక్షలు

అనంతపురం సిటీ, మే 16 ప్రభాతవార్త

ఏపిఈ ఎపి సెట్ 2023 నిర్వహిస్తున్న పరీక్షలను రెండవ రోజు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ వ్యాప్తంగా 94.45 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని ఏపిఈ ఎసి సెట్ 2023 చైర్మన్, విసి రంగ జనార్ధన్ పేర్కొన్నారు. రెం డవ రోజు నిర్వహించిన పరీక్షల్లో ఆంధ్రప్ర దేశ్ వ్యాప్తంగా 48,862 మంది విద్యార్థులు రిజిస్ట్రార్ చేసుకోగా 46,651 మంది విద్యా ర్థులు హాజరు కాగా 95.48 శాతం హాజర య్యా రన్నారు. అదే విధంగా తెలంగాణలో 4,361 విద్యార్థులు రిజిస్ట్రార్ చేసుకోగా 3619 మంది విద్యార్థులు హాజరు కాగా 82.99 శాతం నమో దైందన్నారు. రెండవ రోజు పరీక్షలు సజావుగా సాగినట్లు విసి రంగ జనా ర్ధన్, కో కన్వీనర్ శోభాబిందు పేర్కొన్నారు. ఎస్ఆ ర్ఐటి కళాశాలలో జరుగు తున్న పరీక్షలను విసి రంగ జనార్ధన్ పరిశీలించి సిబ్బం దికి పలు సూచనలు చేశారు.

పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్

వెలిగొండలో భగళాముఖి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

-అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించిన ఎమ్మెల్యే

భగళాముఖి అమ్మవారిని దర్శిం చుకొంటున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్

ఉరవకొండ, మే 16 ప్రభాతవార్త

ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యా వుల కేశవ్ మంగళవారం మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో వెల సిన శ్రీ భగళాముఖి అమ్మ వారిని దర్శించు కున్నారు. పలు శుభకార్యాల్లో పాల్గొన డానికి వచ్చిన సందర్ భంగా ఎమ్మెల్యే అమ్మవారిని దర్శిం చుకొని ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించారు. అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, మే 16 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఆవరణలో వున్న రెవెన్యూ భవన్‌లో మంగళవారం వ్యవసాయ మరి యు అనుబంధశాఖ అధికారులతో కలెక్టర్ ఎం.గౌతమి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి, జిల్లా ఉద్యానవన అధికారి మరియు జిల్లా అధికారులు వారి యొక్క శాఖల ప్రగతి గురించి వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్స రం మిల్లట్స్ ఆఫ్ ఇయర్‌గా నిర్వహించడం జరుగుతు ందని అందువల్ల వ్యవసాయ అధికారులు మరియు శాస్త్రవేత్తలు కలిసి రైతులకు అవగాహన కల్పించి చిరు ధాన్యాల విస్తీర్ణం పెంచే విధంగా చర్యలు తీసుక ోవాలని ఆదేశించారు. వ్యవసాయాధికారులు మరియు రైతు భరోసా కేంద్రం సిబ్బంది ప్రభుత్వం ఇచ్చే వైఎస్ఆర్ రైతు భరోసా, సున్నా వడ్డీ పంట రుణాలు, వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా, యంత్రసేవ పథకం, ఇన్‌పుట్‌సబ్సిడీ మరియు ఇతర పథకా లు రైతులకు అందించడానికి చర్యలు తీసుకో వాలన్నారు. ఈ పంట నమో దును వ్యవసాయ మరియు ఉద్యానవన అధికారులు పక్కగా చేయాలని మరి యు అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు పక్కాగా నిర్వహించి ప్రభుత్వా నికి నివేదిక పంపి ంచాలని తెలియ చేశారు. రైతు భరోసా కేంద్రాల

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, జిల్లా వ్యవసాయాధికారి

సమావేశంలో పాల్గొన్న అధికారులు

భవనాలు త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో రైతు ఆత్మహ త్యలు జరగకుండా పక్కా ప్రణాళికతో ప్రభుత్వ కార్ య్రక్రమాలపై రైతులకు అవగాహన కల్పిం చాలని ఆదేశించారు. ప్రస్తుతం సీజన్ ప్రారం భమైంది. కాబట్టి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు , పురుగుల మందులు అందుబా టులో వుంచే విధం గా వ్యవసా యాది. కారులు చర్యలు తీసుకోవా లన్నారు. యంత్ర పరికరాలు మరియు కిసాన్ డ్రోన్‌ల గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ కేతన్‌గార్గ్, జిల్లా వ్యవసాయఅధికారి చంద్రనాయక్, ఇతర జిల్లా అధికారులు, డివిజన్ అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సమావేశాలకు రాని అధికారులను సరెండర్ చేయిస్తాం

- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ హెచ్చరిక

అనంతపురం సిటీ, మే 16 ప్రభాతవార్త

జిల్లా అభివృద్ధి సంక్షేమం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసే సమావేశాలకు గైర్హాజరయ్యే అధికారులను సరెండర్ చేయిస్తామని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం స్టాండింగ్ కమిటీ సమావేశాలను నిర్వహించారు. జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన ఆర్థిక, ప్రణాళిక పనుల స్థాయి సంఘం సమా వేశాలను నిర్వహించారు. అయితే సమావేశానికి పలు కీలక శాఖల అధికా రులు గైర్హాజరు కావడంపై సభ్యులు ప్రశ్నించారు. ఉన్నత స్థాయి అధికారులు రాకపోతే సమావేశ్శాలు ఏ విధంగా పరిష్కారం అవుతాయని సభ్యులు ప్రస్తావించారు. దీనిపై స్పందించిన జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ ఆయా శాఖల అధికారులకు సమావేశం గురించి సమాచారం అందించారా అని జడ్పిసీఈఓ భాస్కర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి శాఖ అధికా రులకు సమాచారం అందించామని సిఇఓ వివరించడంతో సమావేశాల కు గైర్హాజరైన వారికిమెమోలు ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహి చిన సమావేశంలో పలు పండలాల్లో తాగునీటి సమస్య ఉందని, వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని చైర్మన్ దృష్టికి సభ్యులు తీసుకెళ్లగా, ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికా రులను జడ్పి చైర్మన్ ఆదేశించారు. అదే విధంగా జిల్లాలో వర్షాల వల్ల దెబ్బ తిన్న రోడ్ల మరమ్మత్తులు చేయాలని అధికారులకు చైర్మన్ సూచించగా నిధుల సమస్య ఉందని ఆర్ అండ్‌బి అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన జడ్పి చైర్మన్ ద్వామా నిధులతో దెబ్బతిన్న రోడ్డు ప్యాచీ వర్కులు చేపట్టాలని, ఇదే అంశాన్ని సమావేశంలో తీర్మాణించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. అదే విధంగా వ్యవసాయ స్థాయి సంఘ సమావేశాన్ని పరిగి జడ్పిటిసి శ్రీరామప్ప అధ్యక్షత నిర్వహించగా, వ్యవసాయ రంగ సమస్యలపై సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. సమావేశాలలో జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ అమృతరాజుతోపాటు జడ్పిటిసి సభ్యులు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

వారసత్వ హక్కు పత్రం పొందితే బేషరతుగా సొమ్ము చెల్లించాల్సిందే

- జిల్లా వినియోగదారుల కమీషన్ తీర్పు - అలాచెల్లించని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు కమిషన్ అక్షింతలు

అనంతపురం, మే 16 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరానికి చెందిన చంద్రశేఖర్ 2018 జనవరి 18న మరణించే నాటికి ఆయనకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవింగ్స్ ఖాతాలో 28లక్షలపైగా బ్యాలెన్స్ ఉంది. అతనికి 37 సంవత్సరాల వివాహిత కుమా¯ ర్తె తప్పా వారసులు లేరు. కుమార్తె 3 సంవత్సరాల వయస్సులో అతని భార్య నాగలక్ష్మి ఇల్లు వదిలి వెళ్లిపోయింది. ఆమె ఆచూకీ లేకపోవడంతో ఆ మొత్తం తనకు చెందుతుందని అతని ఏకైక కుమార్తె నాగమణి బ్యాంకును కోరింది. కాగా నామినీగా ఎవరి పేరు లేకపోవడంతో అతని వారసురాలు అని కోర్టు నుంచి ధ్రువపత్రాన్ని తీసుకురావాలని చెప్పడంతో సదరు మొత్తానికి వారసత్వ హక్కు, పత్రాన్ని 13/05/2019న నాగమణి బా ్యంకు వారికి అందజేసినా ఇంకా ఏవేవో పత్రాలు తేవాలని బ్యాంకు వారు తిప్పుకున్నారు. 3/07/2019న లీగల్ నోటీసు జారీ చేయగా, ఆ మొత్తానికి ఇండెమిన్‌టి బాండు, పూచీ దారులు, అఫిడవిట్ దాఖలు చేస్తే ఇస్తామని ప్రత్యుత్తరం పంపారు. అవన్నీ వారసత్వ పత్రం కోసం కోర్టులో దాఖలు చేసి న మీదటే పొందిన కారణంగా అవసరం లేదని, ఉన్నత న్యాయస్థానం తీర్పు ఉదహరి స్తూ తిరిగి లీగల్ నోటీసు ఇచ్చారు. అయినా ససేమీరా అనడంతో విధిలేక జిల్లా వినియోగదారుల కమిషన్ ఎదుట ఫిర్యాదు దాఖలు చేశారు. నోటీసు అందుకున్న బ్యాంకు కమిషన్ ఎదుట కూడా అదే విషయం వెల్లడిం చింది. పత్రాలు అందజేస్తే ఆ మొత్తం చెల్లించడానికి సిద్దమని పేర్కొంది. మరోవైపు బ్యాంకు తరపున అధికారి వాంగ్మూలంలో మృతి చెందిన ఖాతా దారుడు చంద్రశేఖర్ భార్య అని అఫిడవిట్లు, ఇండెమ్నిటి బాండు, పూచీ దారులు బ్యాంకు కోరిన విధంగా దాఖలు చేసిన అశ్వర్థమ్మ అనే మహిళకు సదరు మొత్తాన్ని చెల్లించామని చల్లగా చెప్పారు. కమిషన్ ఎదుట ఫిర్యాదు పెండింగ్‌లో ఉండగా అలా ఎలా చెల్లిస్తారని, వారసత్వ పత్రం పొందిన వారికి కాకుండా వేరొకరికి చెల్లించడం సరికాదని కమిషన్ అభిప్రాయ పడిం ది. కుమార్తెకు మొత్తం సొమ్మును వారసత్వ పత్రం అందజేసిన రోజు నుంచి 6 శాతం వడ్డీతో సహ్యా నెలలోగా చెల్లించ డంతోపాటు, మనోవేదనకు 30 వేలు రూపాయలు, సేవాలోపానికి 20వేల రూపాయలు, ఖర్చులకు 5వేలు రూపాయలతో కలిపి చెల్లించాలని కమీషన్ అధ్యక్షురాలు ఎం.శ్రీలత, సభ్యులు డి.గ్రేస్ మేరీ, బి.గోపీనాథ్‌ల ధర్మాసనం తీర్పు చెప్పింది.

రాష్ట్రం బాగుండాలి అంటే జగన్ సీఎంగా కొనసాగాలి

- ప్రభుత్వ సలహాదారుడు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి - మండల వ్యాప్తంగా సుడిగాలి పర్యటన

వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి

రాప్తాడు, మే 16 ప్రభాతవార్త

రాష్ట్రం బాగుండాలి అంటే జగన్ సీఎంగా కొనసాగాలని ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, ప్రతి కుటుంబానికి నవరత్నాలు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాబోయే 30 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా కొనసాగాలని, అందుకు ప్రతి ఒక్కరూ ఆదరించాలని అన్నా రు. మంగళవారం మండల పరిధిలోనే ప్రసన్నాయనపల్లి, రాప్తాడు, హంపా పురం, రామనేపల్లి, బొమ్మపర్తి గ్రామాలలో ఉపాధి హామీ కూలీలతో, హార్టికల్చర్ సచవాలయ తనిఖీ ఇలా మండలంలో ప్రభుత్వ సలహాదారుడు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి, డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి, ఎంపిడిఓ సాల్మన్‌రాజ్, తహశీల్దారు నరసిం హులతో మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. మండల కేంద్రం లోని ఎంపిడిఓ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి వాలెంటీర్లతో కలిసి జగనన్న నువ్వే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రబుత్వ పాలనపై ప్రజల్లో అపారమైన విశ్వాసం వ్యక్తమైం దన్నారు. కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని పేర్కొన్నారు. అదే విధంగా సచివాలయం ఉద్యోగులకు వాలెంటీర్లకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా పని చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది వాలెంటరీలు, వైసీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

డెంగ్యూ,మలేరియాల పట్ల అప్రమత్తంగా వుంటూ చికిత్సచర్యలు తీసుకోవాలి

- జాతీయ డెంగ్యూ దినోత్సవంలో కమిషనర్, డిఎంఅండ్‌హెచ్‌ఓలు ఆదేశం

అనంతపురం, మే 16 ప్రభాతవార్త

డెంగ్యూ, మలేరియా వ్యాధుల లక్షణాలు, చికిత్సకు తీసుకో వాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై సంబంధిత అధికార యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తూ తగు చర్యలు తీసుకో వాలని నగరపాలక సంస్థ కమిషనర్ రమణా రెడ్డి, డిఎంఅం డ్‌హెచ్‌ఓ డాక్టర్ వీరబ్బాయి, జిల్లా మలేరియా అధికారి ఓబులు ఆదేశించారు. మంగళవారం స్థానిక నగరపాలక సంస్థలో న్యూ కౌన్సిల్ భవనంలో నగర కమిషనర్ రమణారెడ్డి అధ్యక్షతన జాతీ య డెంగ్యూ దినోత్సవంలో భాగంగా సంబంధిత అధికా రులు, సిబ్బం దితో ప్రత్యేక సమా వేశం నిర్వహించి డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల సిబ్బంది వ్యవహరి ంచాల్సిన తీరు, నివారణ చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమా వేశంలో ప్రధానంగా దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, చికున్‌గు న్యా, బోధ వ్యాధి, మెదడవాపు వ్యాధులు వంటివి వస్తా యని,దోమ జీవిత చరిత్ర గురించి, దోమల వృద్ధి చెందే ప్రదేశాల గురించి తెలియజేస్తూ దోమ ల పెరుగు దలను అరికట్టడానికి ఎంతో చిత్తశుద్ధితో అధికారులు, సిబ్బంది కృసి చేయాలని, అలాగే ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి పరిసరప్రాంతాలను పరిశుభ్ర ంగా వుంచుకోవడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, నగర పాలక సంస్థ ఆరోగ్య అధికారి డాక్టర్ గంగా ధర్‌రెడ్డి, జిల్లా మలేరియా కార్యా లయ బృందం సభ్యులు సయ్యద్ నూర్‌బాషా, గిరిధర్‌రెడ్డి, అసిస్టెంట్ మలేరియా అధికారి సత్య నారాయణ, సబ్ యూనిట్ మలేరియా అధికారి మద్దయ్య, డీఈ రామప్రసాద్‌రెడ్డి, ఏఎస్ఓ ప్రవీణ్‌కుమార్‌లతో పాటు శానిటేషన్ సెక్రట రీలు, హెల్త్ సెక్రటరీ లు,మహిళా పోలీస్‌లు, యుపిహెచ్‌సి మెడికల్ ఆధికా రులు, క్లాప్ నోడల్ అధికారులు, మున్సిపల్ రెవెన్యూ అధికారులు, ఆర్‌పీ లు, సిఓలు, డిఈలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ, మలేరియా నివారణ సమీక్షలో మాట్లాడుతున్న అధికారులు, హాజరైన ఉద్యోగులు, సిబ్బంది

పక్కా వ్యూహంతో ఎన్నికలకు వెళ్దాం

- క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల సమావేశంలో మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం కలెక్టరేట్, మే 16 ప్రభాతవార్త

వచ్చే సార్వత్రిక ఎన్నికలకు పక్కా వ్యూహంతో ముందుకెళ్దామని ప్రతి కుటుంబం, ప్రతి ఓటరుకు సంబంధించి సమాచారం మన వద్ద వుండాలని మాజీ మంత్రి పరిటాల సునీత సూచించారు. రాప్తాడు నియోజకవర్గంలోని క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో ఆమె కీలక సమావేశాన్ని నిర్వహించారు. అనంత ¯పురం లోని పరిటాల స్వగృహంలో జరిగిన సమావేశానికి అన్ని మండలాల క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ఎన్నికలు ఇక ఎంతో దూరం లేవని నాయకులంతా పూర్తిస్థాయిలో అప్రమత్త ంగా వుండాలన్నారు. గతంలో జరిగిన పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా ఓటర్ లిస్టు విష యంలో గతంలో మనం వేమరపాటుగా వున్నామని, అది వైసిపికి కలిసివచ్చి ందన్నారు. ఈ సారి అలాంటి అవకాశానికి తాలు లేకుండా చూసుకోవా లన్నారు. ప్రతి 30 నుండి 40 కుటుంబాలకు ఒక కుటుంబసాధి కారసాం ¯థిని నియమించాలని క్లస్టర్ ఇన్‌చార్జ్‌లకు సూచించారు. 30,40 కుటుంబాల బాధ్యత పూర్తిగా వారే తీసుకోవాలన్నారు. ఎక్కడ చిన్న పొరపాటుకు తావులే కుండా చూసుకోఎాలన్నారు. ఓటర్ వెరిఫికేషన్ చాలా ప్రధానమైందన్నారు. హౌస్ మ్యాపింగ్ కూడా పూర్తి చేయాలన్నారు. ఈ విషయాలపై నాయకులు దృష్టి పెడుతూనే నియోజకవర్గంలో పార్టీకి సంబంధించిన అంశాల మీద ఫోకస్ చేయాల న్నారు. ఎన్నికలకు ఇంకా చాలా సమయం వుందన్న భావనలో ఎవరూ వుండవద్దన్నారు.

ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలకు తరలిరండి : బుధవారం మడకశిరలో జరిగే ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలకు పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు తరల